క్లుప్తంగా

పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

నల్లగొండ టౌన్: మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సుమారు ఐదు నెలల నుంచి బిల్లులు, వేతనాలు రాక ఇబ్బంది పడుతున్నారని, వెంటనే వారి పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్లగొండలోని దొడ్డి కొమురయ్య భవనంలో జరిగిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు. పెంజర్ల సైదులు, అవుట రవీందర్, ఖరీమున్నీసా, సంగీత, వసంత, మంగ, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

సీఐటీయూ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి



మాట్లాడుతున్న లక్ష్మీనారాయణ

దేవరకొండ : దేవరకొండ పట్టణంలో అక్టోబర్ 26, 27తేదీల్లో నిర్వహించనున్న సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీ నారాయణ పిలుపునిచ్చారు. గురువారం దేవరకొండలో నిర్వహించిన సీఐటీయూ నియోజకవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కార్మిక వర్గాల హక్కుల కోసం సమరశీల ఉద్యమాలు నిర్మించిన ఘనత సీఐటీయూదన్నారు. మోదీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను బానిసలుగా మార్చే కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఈ సమావేశంలో నాయకులు నల్ల వెంకటయ్య, ఎండి. రహీం, ఓడపల్లి యాదగిరి, తదితరులున్నారు.

దాచారం వాసికి డాక్టరేట్

నేరేడుచర్ల : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన మల్లోజు శ్రీనివాసాచారి ఉస్మానియా యూనివర్సిటీలో పీహెచ్‌డీ పట్టా పొందాడు. ఉస్మానియా యూని వర్సిటీలోని హెచ్ఓడీ బి. విజయ పర్యవేక్షణలో 'రైటర్స్ యాస్‌ఏ యాక్టివిటీస్ ఏ స్టడీ ఆఫ్ ఎలక్టెడ్ వర్క్' పై పరిశోధన నిర్వహించాడు. ప్రస్తుతం శ్రీనివాసాచారి నకిరేకల్ డిగ్రీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు.

ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న సంజీవ్ నాయక్

మిర్యాలగూడ అర్బన్: యూరియా కోసం నిర్వహించిన ధర్నాలో పాల్గొన్న గిరిజన యువకుడిపై వాడపల్లి ఎస్‌ఐ థర్డ్ ప్రయోగించడం దారుణమని, తక్షణమే ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సంజీవ్ నాయక్ డిమాండ్ చేశారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ధనావత్ ప్రకాష్‌నాయక్, ఉపాధ్యక్షులు వీరనాయక్, వినోద్‌నాయక్, నాగు నాయక్, చిట్టిబాబునాయక్, బాలు నాయక్, రాందాస్‌నాయక్, లచ్చు నాయక్, నరేష్ నాయక్, నవీన్‌నాయక్ పాల్గొన్నారు.

కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలి

మాడుగులపల్లి : కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలకు కార్మికులు సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రొండి శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాసేలా 8 గంటల పనిని 10 గంటలుగా మార్చేందుకు కుట్రలు చేస్తుందన్నారు. అనంతరం సీఐటీయూ మండల నూతన కన్వీనర్‌గా ఖమ్మంపాటి పరుశురాములును ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బొంగర్ల ఎల్లయ్య, బొల్లంపల్లి శ్రీనివాస్, ఇరుగు యాదమ్మ, మణెమ్మ, బాలయ్య, సైదులు, యాదయ్య, అంజయ్య పాల్గొన్నారు.

సత్యనారాయణరెడ్డి కుటుంబానికి పరామర్శ

నిడమనూరు : రైతు నాయకుడు, నర్సింహులగూడెం ఆలయ కమిటీ చైర్మన్ పల్‌రెడ్డి సత్యనారాయణరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండురంగారెడ్డి, పలువురు నాయకులు గురువారం పరామర్శించారు. ఈ కార్యక్రమంలో దిలీప్‌కుమార్ రెడ్డి, నాగెండ్ల కృష్ణారెడ్డి, రవీంద్రారెడ్డి, చామల సురేందర్‌రెడ్డి, వంగాల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంధకారంలో మిర్యాలగూడ పట్టణం

మిర్యాలగూడ అర్బన్: మిర్యాలగూడ పట్టణంలోని ప్రధాన రోడ్డు మొత్తం అంధకారంలో ఉంది. మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు మధ్యన ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లు వెలగడం లేదు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ నుంచి రాజీవ్‌చౌక్, నల్లగొండ రోడ్డు లోని రామచంద్రగూడెం వరకు, కోదాడ రోడ్డులో ఈదులగూడ వరకు రోడ్డు మధ్య ఏర్పాటు చేసిన లైట్లు వెలగకపోవడంతో పూర్తిగా అంధకారంగా మారింది. అధికారులు స్పందించి ప్రతిరోజు లైట్లు వెలిగే విధంగా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

లో లెవల్ కల్వర్టులతో అవస్థలు



నిడమనూరు - బంకాపురం రోడ్డులో వరద తీవ్రతకు కొట్టుకపోయిన లో లెవల్ బ్రిడ్జి



ఊట్కూరు - నందికొండ వారిగూడెం గ్రామాల మధ్య డైవర్షన్ రోడ్డుపై ప్రవహిస్తున్న వాగు

- ఊట్కూరు-నందికొండవారిగూడెం మధ్య నిలిచిన రాకపోకలు
- ఇబ్బందులు పడుతున్న నిడమనూరు -బంకాపురం గ్రామాల ప్రజలు

నిడమనూరు : వర్షాల సీజన్‌లో లో లెవల్ కల్వర్టుల పైనుంచి వరద ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందుల ఎదుర్కొంటున్నారు. ఊట్కూరు వద్ద డైవర్షన్ తాత్కలిక బ్రిడ్జి పైనుంచి నీరు వెళ్తుండడంతో వారం రోజులుగా ఊట్కూరు నివాసితులు నల్లగొండ రోడ్డు నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. ఊట్కూరు–నందికొండ వారిగూడెం వద్ద కొత్త బ్రిడ్జి నిర్మాణంలో ఉండటంతో డైవర్షన్ రోడ్డులో తాత్కాలిక రోడ్డు బ్రిడ్జి పూర్తిగా కొట్టుకపోయింది. దీంతో వ్యవసాయ పనులకు, రాకపోకలకు ఊట్కూరు, నందికొండవారిగూడెం వాసులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బుధవారం ఊట్కూరులో వరద నీటి సీసీ పైపులైనులో ఓ గంగిరెద్దు ఇరుక్కపోయి చనిపోయింది. రెండు వారాల క్రితం వలసకూలీ కొట్టుకపోగా, స్థానికులు కాపాడారు.

బంకాపురం రోడ్డులో...

నిడమనూరు శివారులోని ఆదర్శ పాఠశాల సమీపంలో గల లోలెవల్ కల్వర్టు నుంచి నిడమనూరు చెరువు వరద ప్రవహిస్తుడటంతో రాకపోకలు నిలిచిపోయాయి. నిడమనూరు మండలకేంద్రానికి బంకాపురం, వెనిగండ్ల, సూరేపల్లి గ్రామాల నుంచి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో మూడు గ్రామాల ప్రజలు 14వ మైలు(అ లీనగర్), వెంకటీనగర్ నుంచి రాకపోకలు సాగిస్తుండటంతో 6 నుంచి 8 కిలోమీటర్ల వరకు దూరభారం పెరిగింది. ఎప్పటినుంచో లో లెవల్ కల్వర్టు వద్ద హై లెవల్ వంతెన నిర్మాణానికి డిమాండు ఉన్నప్పటికీ కార్యరూపం దాల్చడంలేదు. దీంతో బంకాపురం, వెనిగండ్ల, సూరేపల్లి గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



వ్యవసాయశాఖ అధికారుల సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

దేవరకొండ : రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ, పోలీస్‌శాఖ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు ప్రతిపక్ష నాయకుల కుట్రలతో యూరియాపై అపోహలు సృష్టిస్తున్నారని, అధికారులు అప్రమత్తంగా ఉండి రైతులకు యూరియా అందేలా చూడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో యూరియా సరఫరా చేయని కారణంగా రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని సహకార పరపతి సంఘాల ద్వారా రైతులకు సరిపడా యూరియా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. యూరియాను ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఏఎస్పీ మౌనిక, ఏడీఏ శ్రీలక్ష్మి, వ్యవసాయ అధికారులున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పనులపై సమీక్ష

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులపై గురువారం దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ ఎంపీడీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో నిర్ణయించిన లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన వివరాలను క్షేత్రస్థాయి అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు మంజూరయ్యేలా చూడాలని కోరారు. అనంతరం ఇళ్ల మంజూరు, మార్కింగ్ చేసిన ఇళ్లు, పురోగతిలో ఉన్న నిర్మాణాలపై ఆయన సమీక్షించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ రమణారెడ్డి, ఆయా మండలాల ఎంపీడీఓలున్నారు.

ఆర్టీఏ కార్యాలయ ఏర్పాటుకు స్థల పరిశీలన

కొండమల్లేపల్లి : మండల కేంద్రంలో ఆర్‌టీఏ కార్యాలయ ఏర్పాటుకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులతో కలిసి గురువారం స్థలాన్ని పరిశీలించారు. వాహనదారుల సౌకర్యార్థం ఆర్‌టీఏ కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, డీటీసీ డాక్టర్ వాణి, టీటీఓ లావణ్య, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్, ఎంపీఐ కొండయ్య, ఏఓ జానకిరాములు, ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ విజయలక్ష్మి తదితరులున్నారు.

వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు

మిర్యాలగూడ : బీఆర్ఎస్ అధికారం కోల్పోయాక కేటీఆర్‌కు మతిభ్రమించిందని ఎమ్మెల్సీ కెతావత్ శంకర్ నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి విమర్శించారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. మిర్యాలగూడ నియోజకవర్గంలో ఒక్క యూరియా బస్తా కూడా పక్కదారి పట్టకపోయినా యూరియా అమ్ముకున్నట్లు అసత్య ఆరోపణలు చేశారని ధ్వజమెత్తారు. అధికారంలో ఉన్నప్పుడు కేటీఆర్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వంపై, ఎమ్మెల్యేలపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. జగదీష్‌రెడ్డి స్థాయికి మించి మంత్రులు వెంకట్ రెడ్డి, ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలను విమర్శిస్తున్నారని అన్నారు. దామరచర్ల మండలంలో ఇద్దరు గిరిజన కుటుంబాల మధ్య జరిగిన పంచాయితీతో రాజకీయంగా లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. గుంట వ్యవసాయ భూమి కూడా లేని సాయి సిద్దు యూరియా కోసం ధర్నా చేయడమేంటని, అదికూడా మిర్యాలగూడలో ధర్నాలో పాల్గొంటే దామరచర్లలో జరిగినట్లు సృష్టించారని అన్నారు. పోలీసులు శాంతి భద్రతలను కాపాడేలా చర్యలు తీసుకుంటే వారిపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

త్వరలోనే జైళ్లో ముగ్గురికీ ఇందిరమ్మ ఇండ్లు....

చర్లపల్లి జైలులో కేటీఆర్‌కు, జిల్లా కేంద్రంలోని జైళ్లో మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి, మిర్యాలగూడ జైళ్లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావుకు ప్రత్యేకంగా ఇందిరమ్మ ఇండ్లు కట్టించి ఇస్తామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. గిరిజన అన్నదమ్ముల మధ్య ఉన్న పంచాయతీని రాజకీయంగా మలిచి బీఆర్ఎస్ నాయకులు లబ్ధిపొందాలని చూస్తున్నారని చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్యయాదవ్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, తలకొప్పుల సైదులు, పాదిల శ్రీనివాస్, మాలి కాంతారెడ్డి, గుండు నరేందర్, బసవయ్యగౌడ్, షేక్ జిందా విమర్శించారు.

పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

కొండమల్లేపల్లి : మండలంలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామంలోని 119వ బూత్ పరిధిలో గురువారం పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బూత్ అధ్యక్షుడు భూతరాజు భరత్‌కుమార్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో చెనమోని రాములు, నెల్లికంటి గోపి, యలిజాల శ్రీను, బొడ్డు యాదయ్య, మాచర్ల వెంకటయ్య, మల్లేష్, మాత్రునాయక్, విజయనాయక్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

పండిట్ దీన దయాళ్ జయంతి

మిర్యాలగూడ టౌన్ : పట్టణంలోని హౌసింగ్‌బోర్డులో గల బీజేపీ కార్యాలయంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సాధినేని శ్రీనివాస్‌రావు, బంటు సైదులు, తుమ్మలపల్లి హన్మంతరెడ్డి, కన్మంతరెడ్డి అశోక్‌రెడ్డి, కంచు కొమ్ముల వేణు, బంటు గిరి, పెద్దబోయిన వెంకటరమణ, మూల రాజిరెడ్డి, కొంగరి వెంకటరమణ, నక్క రవిబాబు, పోరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి

మాడుగులపల్లి : దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతిని గురువారం మండల కేంద్రంలో మండల బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల కేంద్రంలోని పశువైద్యశాలలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు ఇటికాల జాన్‌రెడ్డి, బొమ్మకంటి నర్సింహ, కడియం సైదులు, వేముల లక్ష్మణ్, రాచకొండ దశరథ, దారమళ్ల నాగరాజు, రాజవరపు గురుస్వామి, సంకలమద్ది శ్రీనివాస్‌రెడ్డి, కదారి వెంకట్‌రెడ్డి, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ బీజేపీ కార్యాలయంలో..



కొండమల్లేపల్లి : మొక్కలు నాటుతున్న నాయకులు



మాడ్గులపల్లిలో మొక్కలు నాటుతున్న బీజేపీ నాయకులు

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

దేవరకొండ : నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. గురువారం దేవరకొండ పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఆయన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమన్నారు. నేర నియంత్రణతో పాటు కేసు దర్యాప్తులో సీసీ కెమెరాల పాత్ర కీలకమన్నారు. ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా స్థానిక పోలీసులు సీసీ కెమెరాలను మానిటర్ చేస్తారన్నారు. అనంతరం ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ప్రతి కెమెరాను అనుసంధానం చేసి భద్రతాపరమైన చర్యలు చేపట్టేలా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలు, గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మౌనిక, సీఐ వెంకట్‌రెడ్డి, ఆర్డీఓ రమణారెడ్డి, తహసీల్దార్ మధుసూదన్‌రెడ్డి, కమిషనర్ సుదర్శన్, తదితరులున్నారు.



కమాండ్ కంట్రోల్ రూంలో సీసీ కెమెరాలు ప్రారంభించి పరిశీలిస్తున్న ఎస్పీ, ఎమ్మెల్యే

రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వండి



రక్తదాన శిబిరం ప్రారంభిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు వర్షిత్‌రెడ్డి, తూటుపల్లి రవి

దేవరకొండ : రక్తదానం చేసి ప్రాణదాతలు అవ్వాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్, పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ 75వ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం దేవరకొండలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. అనంతరం దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు కేతావత్ లాలునాయక్, కర్నాటి సురేష్, వానం నరేందర్‌రెడ్డి, అనిత, బెజవాడ శేఖర్, నక్క వెంకటేష్, చెనమోని రాములు, ఏటి కృష్ణ, వస్కుల సుధాకర్, రాము నాయక్, వినోద్‌చారి, సైదా, సురేందర్‌రెడ్డి, రామలింగం, భరత్, ఆంజనేయులు పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

త్రిపురారం : మద్యం సేవించి వాహనాలు నడపరాదని, వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలని ఎస్‌ఐ గైకూరి నరేష్ అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో త్రిపురారం పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండల ప్రజలకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఎస్‌ఐ గైకూరి నరేష్ మాట్లాడుతూ.. డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలని, మైనర్లు వాహనాలు నడపడం నేరమని, వాహనదారులు తప్పసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టాలను ఎవరు అతిక్రమించినా చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో త్రిపురారం ఎంఈఓ రమావత్ రవి, పోలీస్ సిబ్బంది, పోలీస్ కళాజాతా బృందం పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ

తండాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

పెద్దవూర : తండాలలో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ఆది కర్మయోగి అభియాన్ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీఓ మానె ఉమాదేవి అన్నారు. ఆది కర్మయోగి అభియాన్ పథకంపై గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన విలేజ్ మాస్టర్ శిక్షణ శిబిరంలో పాల్గొని మాట్లాడారు. గిరిజనుల జీవితాలలో గణనీయమైన మార్పును తీసుకువచ్చి, వారిని గ్రాస్ రూట్ లెవల్ నుంచి చేంజ్ మేకర్స్‌గా తీర్చిదిద్దే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేసినట్లు తెలిపారు. మండలంలోని పాల్తీతండా, పర్వేదుల, జయరాంతండా, తుంగతుర్తి, నాయనివానికుంటతండా, సీమానాయక్‌తండా, పొట్టివానితండా, చింతపల్లితండా, కుంకుడుచెట్టుతండా, చలకుర్తి గ్రామ పంచాయతీలను ఆది కర్మయోగి అభియాన్ పథకం కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆది కర్మయోగి అభియాన్ జిల్లా మాస్టర్ ట్రైనర్ డాక్టర్ నగేష్, మండల బ్లాక్ మాస్టర్ ట్రైనర్ కొల్లు బాలకృష్ణ, ఎంఈఓ తరి రాములు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ దీక్షిత్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకాయమ్మ, ఏపీఎం రాందాస్‌నాయక్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ సీహెచ్ గిరిధర్ తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూరలో ఆది కర్మయోగికి నివాళులర్పిస్తున్న అధికారులు

మున్సిపల్ కమిషనర్‌గా పెదగట్టు వాసి



వినోద్‌కుమార్

పెద్దఅడిశర్లపల్లి : మండలంలోని పెద్దగట్టుకు చెందిన ముఢావత్ బుజ్జి– శంకర్ దంపతుల కుమారుడు ముఢావత్ వినోద్‌కుమార్ గ్రూప్–1 మెయిన్స్‌లో 470.5 మార్కులు సాధించి మున్సిపల్ కమిషనర్ ఉద్యోగం సాధించాడు. ప్రస్తుతం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో రాష్ట్ర స్థాయిలో 224వ ర్యాంకు, ఎస్టీ కేటగిరిలో 14 వ ర్యాంకు సాధించాడు. మల్టీజోన్–2లో 9వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటాడు. దీంతో మండల ప్రజలు, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా చూడాలి



వాడపల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి

మిర్యాలగూడ : నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా ఎప్పటికప్పుడు నీరందించాలని డీఆర్‌డీఓ శేఖర్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన దామరచర్ల మండలం వాడపల్లి, కొండ్రపోల్ గ్రామాల్లోని నర్సరీలను ఆకస్మికంగా సందర్శించి మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కలను ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాడపల్లిలో ఉపాధిహామీ కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు వారి మొబైల్ యాప్ ద్వారా చేసే ఈకేవైసీ విధానాన్ని పరిశీలించారు. ఈకేవైసీని గ్రామంలోని ప్రతి ఉపాధిహామీ కూలీకి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో క్లస్టర్ ఏపీడీ బాలకృష్ణ, ఏపీవో, ఏపీఎం, సీసీలు, వీవోఏలు, ఈసీ, టీఏలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

మాల్స్‌ను సందర్శించిన కేజీబీవీ విద్యార్థులు



మిర్యాలగూడ పట్టణంలోని మాల్‌ను సందర్శించిన విద్యార్థినులు

మిర్యాలగూడ టౌన్ /పెద్దవూర : పెద్దవూర కస్తూరిబా గాంధీ విద్యాలయం విద్యార్థినులు వృత్తి విద్యలో ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలోని సాగర్ రోడ్డులో గల జీవీ షాపింగ్ మాల్‌ను ఉపాధ్యాయురాలు కారె రజిత ఆధ్వర్యంలో సందర్శించారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థినులు తదితరులున్నారు.

వీధి వ్యాపారులకు లోక కల్యాణ్ పథకం

- మెప్మా జిల్లా కో ఆర్డినేటర్ శివాజీ

మిర్యాలగూడ టౌన్ : కేంద్ర ప్రభుత్వం కరోనా సమయంలో ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన పీఎం స్వనిధి పథకాన్ని ప్రస్తుతం లోక కల్యాణ్ పథకంగా అమలులోకి తీసుకువచ్చిందని మెప్మా జిల్లా కో ఆర్డినేటర్ శివాజీ తెలిపారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో వీధి విక్రయదారులకు 'ఆహార శుభ్రత'పై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లోక కల్యాణ పథకంపై మేళా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ మేళాలో చిరు వ్యాపారులకు ఆహార భద్రతపై శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా టౌన్ మిషన్ కో ఆర్డినేటర్ పోతెపాక బక్కయ్య, ట్రెనింగ్ కో ఆర్డినేటర్ లచ్చిరాం, సీవోలు మామిడాల శ్రీనివాస్, కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివాజీ

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- సీబీసీ సహాయ సంచాలకుడు కోటేశ్వర్‌రావు

మిర్యాలగూడ టౌన్ : యువత మాదక ద్రవ్యాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) సహాయ సంచాలకుడు కోటేశ్వర్‌రావు అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ పోషకాహార మసోత్సవాల్లో భాగంగా సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో 'అందరికి పోషకాహారం' అనే అంశంపై రెండవ రోజు ఛాయ చిత్రాలను ప్రదర్శనలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోషకాహారం, శారీరక దారుఢ్యంపై యువత దృష్టి సారించాలన్నారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. పోషకాహారంపై కళాబృందాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బధిర విద్యార్థులు, ఉపాధ్యాయులు, పలువురు పాల్గొన్నారు.



ఛాయ చిత్ర కార్యక్రమంలో పాల్గొన్న కోటేశ్వర్‌రావు

తడిపొడి విధానంతో అధిక దిగుబడులు



అవగాహన కల్పిస్తున్న గౌస్‌మియా



రైతులకు చెక్కులు అందిస్తున్న గౌస్‌మియా

మాడుగులపల్లి : తడిపొడి విధానం అనుసరించడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని వివేకానంద గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఎండి.గౌస్‌మియా అన్నారు. గురువారం మండలంలోని గుర్రప్పగూడెం గ్రామంలో రైతులకు తడిపొడి విధానంపై ఆయన అవగాహన కల్పించారు. గ్రామంలో తడిపొడి విధానాన్ని అమలుపరుస్తున్న రైతులకు ప్రోత్సాహకంగా రూ.1.88 లక్షల విలువగల చెక్కులను అందచేశారు. కార్యక్రమంలో సీసీఎస్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ కార్తీక్, నీరజ, బిష్మ్‌సింగ్, పాండు, ఏవో శివరాంకుమార్, రైతులు కట్టా కృష్ణారెడ్డి, వెంకట్ రెడ్డి, జాన్‌రెడ్డి, గాలయ్య, అంజన్‌కుమార్, నాగయ్య, శ్రీను పాల్గొన్నారు.

శ్రీకాత్యాయని దేవిగా దుర్గామాత

త్రిపురారం : మండలంలోని పలు గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. గురువారం దుర్గామాత భక్తులకు శ్రీకాత్యాయని దేవిగా దర్శనమిచ్చారు. భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు గ్రామాల్లోని దుర్గామాత మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దుర్గామాత మాలధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



లక్ష్మీనర్సింహ ఆలయంలో దుర్గామాతను పూజిస్తున్న భక్తులు